# మబ్బుల్లో చంద్రుడు

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

## కొత్తపల్లి ఉదయబాబు

హఠాత్తుగా వెనకనించి చుట్టేస్తూ బామ్మగారి బుగ్గను సున్నితంగా కొరికి కిలకిలా నవ్వుతున్న వర్ధనిని చిరుకోపంగా చూస్తూ చేతుల్లో ఉన్న వారపత్రికను పక్కనపెట్టి ఒక చేత్తో బుగ్గను తడుముకున్నారు వర్ధనమ్మగారు.

''అబ్బబ్బ.. మీ ఆయన ఊరెళ్ళిపోవడం కాదుగానీ నాకొచ్చి పడిందే చావు. అయినా నీకిదేం దొబ్బిడాయే తల్లీ! రాత్రిళ్ళు పక్కలో పడుకుని కాళ్ళు మీదేస్తావు. రాత్రి నిద్రలేదు కదా అని పగలు నడుం వాలిస్తే ఎముకలు విరిగేలా కౌగలించుకుంటావు. ఏదైనా చదువుకుంటుంటే ఇలా ఏమరుపాటుగా వచ్చి బుగ్గలు కొరికిపోతావు. ఎలాగే నీతో చచ్చేది. ఏదీ! మీ ఆయన అడ్రస్ ఇలా పట్రా. ముందా గాడిదకి ఓ టెలిగ్రామ్ ఇచ్చి వెంటనే రమ్మంటాను. ఈ ఆషాడమాసాలూ అవి ఎవరు కనిపెట్టారో గాని ఈ కాలం పిల్లలు పిల్లలు కాదురా దేవుడా! ఇంతకీ ఏమిటి సంగతి?'' అంది వర్ధనమ్మగారు.

''విశేషమే! ఏమిటో చెప్పుకో?'' అంది కొంటెగా నవ్వుతూ.

''ఏముందీ! మీ ఆయన ఉత్తరం రాసుంటాడు. అదే నా మనవడు గాడిద'' అందామె కావాలని 'గాడిద' అన్నచోట వత్తిపలుకుతూ.

''రాసింది నీ మనవడు గాడిద కాదు పైన నీ అడ్రస్సే ఉంది. బహుశా తాతయ్య అనుకుంటా. ఇక్కడ నేను పడుతున్న అవస్థ అక్కడ తాతయ్య పడుతున్నట్టున్నా రు'' అంది వర్ధనమ్మగారి బుగ్గలు సాగదీస్తూ వర్ధని. వర్ధనమ్మగారు ఒక్క క్షణం సిగ్గుపడ్డారు.

''ఈ వయసులో నాకు ఆయన ఉత్తరం రాయడం ఏమిటి? నీ మొహం'' అందామె అరివిరిసిన తామరలా హొయలుపోతూ.

''ఇదుగో చూడు నా మాట అబద్ధం అయితే'' అంటూ కవర్ బామ్మ చేతిలో పెట్టింది వర్ధని.

కవర్‌లోంచి నాలుగు మడతల కాగితం బయటకు లాగింది వర్ధనమ్మగారు.

అందులోంచి చామంతి రేకులు, బంతి రేకులు, సంపంగి రేకులు రాలి ఆమె ఒళ్ళోపడ్డాయి.


'ఈయనకు నిజంగానే పైత్యం ఎక్కినట్టుంది. ఇంటికెళ్ళాక చెబుతాను' అనుకుంటూ కాగితం మడతలు విప్పారామె.

''నా ప్రాణంలో ప్రాణమైన వర్ధనికి'' అని ఉండడంతో సంతకం చూసిందామె.

''నిన్ను గెలిచి ఓడిన నీ ప్రియపురుషుడు చంద్రం'' అని ఉంది,


''నీ బొంద! ఇది నీకు రాసిందేనే. అనవసరంగా ఎంత టైం వేస్ట్ చేసుకున్నావ్?'' అంటూ మనవరాలి చేతిలో కవరు, లెటరు ఉంచి తన ఒంటిపై పడిన పూలరేకులతో ఆమెను ముఖం మీద కొట్టారు వర్ధనమ్మగారు.

ఆమె కెంపు బుగ్గలకు తాకిన మైకం విడలేనట్లుగా కొన్ని, ఆమె పైకంటి పాపలపై కొన్ని, దొండపండు పెదవులపై కొన్ని, ఎగురుతున్న ముంగురులలో చిక్కి బయటపడలేక విల విలలా



డుతున్నవి కొన్ని సగర్వంగా తమ లోని సజీవత్వాన్ని ప్రదర్శిస్తుంటే తొలిరాత్రి గదిలోకి వెళ్ళి ఉదయం ఇవతలికి వచ్చిన వర్ధని రూపం గుర్తుకొచ్చింది వర్ధనమ్మగారికి.

ఇంకా ఏమైనా మాట్లాడితే సమయం వృధా అనుకున్న వర్ధని రివ్వునలేచి తన గదిలోకి కవరు, కాగితం తీసుకుని రివ్వున వచ్చి తన కాట్ మీద వాలిపోయింది.




తనమీద ఇరవై సంవత్సరాల దోరవయసు, పరిపూర్ణమైన కొన్ని సొగసులతో ఒక్కసారిగా వెల్లకిలా పడేసరికి మెత్తని ఆ పరుపు, పెదవుల ఒత్తిడికి రక్తం ఎగజిమ్ముతూ మరింత ఎర్రదనంతో మెరిసిపోతూ మరింత నిగారించిన పడుచు పిల్ల పెదవుల్లా పైకి ఉబ్బింది.

పరికిణీ జారిన ఆమె మోకాళ్ళు ఏపుగా పెరిగిన జొన్నకంకులకు ప్రతి రూపాల్లా ఉంటే, వాటికి వ్రేలాడుతున్న మువ్వల వెండిపట్టీలు లయబద్ధంగా కదుపుతున్న ఆమె కాళ్ళకు తాళం వేస్తున్నాయి.

ఆమె నాభిలోతు, మెత్తని పరుపుకి మధ్య ఇరుక్కుపోయిన గాలి ధన్యత చెందిన పరవశం చేతనో ఉక్కిరిబిక్కిరై విలవిలలాడడం చేతనో అక్కడే తిరగాడుతోంది.

జారిన పైట, వక్షాన్ని చుట్టబెట్టిన జాకెట్టూ లేకపోతే తను మాయాప్రవరుడై ఆ వరూధినీ సోయగాన్ని ఒక్క పట్టుపట్టే అవకాశం కల్పించమని ఆ పరుపే పురుషుడైతే భగవంతుని ఆ ఒక్క వరమే కోరేదేమో అన్న విధంగా ఆ ప్రదేశంలో మాత్రం పరుపునిశ్చలంగా ఉంది.

మన్మథుని వింటినుండి వెలువడిన కలువబాణాల పరంపరలా ఆమె చూపుల బాణాలు అతను రాసిన అక్షరాల లేళ్ళ గుంపును వేటాడుతున్నట్టుగా పరుగెట్టసాగాయి.

''నీ శంఖపు మెడ మీద ముద్దులతో రాయునది. శరీరానికి గాయమై రక్తం వచ్చి సలుపుపెట్టినప్పుడు కూడా ఇంత బాధపడలేదు. వనీ! ముచ్చటైన మూడురాత్రులలో మనసంతా తీపి గాయాలై శాపం పొందిన ఇంద్రునిలా బాధపడుతున్నాను. నా నరాల వీణలన్నీ తీయని అనుభవంతో తీరని సలపరంతో మరిన్ని మైళ్ళ పొడవు నాలో సాగిసాగి పేలిపోతాయేమో అన్నంత బాధ. ఇంత కాలం ఎక్కడ దాచావు ఈ నీ సోయగాన్ని. అరె! ఊటబావిలాంటి నీ శరీరం నుంచి ఎంత సౌఖ్యాన్ని చేదుకున్నా తనివి తీరడం లేదని ప్రయత్నం చేస్తున్న సమయంలో ఏమిటి మనమధ్య ఈ ఎడబాటు?

ఆ టెలిగ్రామ్ కూడా మన మూడురాత్రుల తర్వాతే రావాలా? అది జరగక ముందే వస్తే నువ్వేమిటో తెలుసుకుంటున్న నేను ఏ బాధా లేకుండా హాయిగా వెళ్ళిపోయేవాడిని. ఇంతకన్నా ఎక్కువ ఆలోచిస్తే నా నరాలు తెగిపోయేలా ఉన్నాయి. అందుకే విజయవాడ రైల్వేస్టేషన్లోనే దీనిని రాసి పోస్ట్ చేస్తున్నా.

అమ్మమ్మకు నా క్షమార్పణలు చెప్పు. కవరులో మూడు వేల రూపాయలకు డీడీ తీసి పంపుతున్నాను. ఆ డబ్బు విత్‌డ్రా చేసి అమ్మమ్మకు ఇవ్వు. ఎందుకో గుర్తుందిగా. నేను వచ్చేసరికి 'అది', నువ్వు కూడా రెడీ అయిపోవాలి. ఎలాగోలా నీ సన్నిధిలో నెలరోజుల్లోగా ఉంటాను.

-ఉంటాను డియర్!

నిన్ను గెలిచి ఓడిన నీ ప్రియ పురుషుడు చంద్రం''

ఉత్తరాన్ని తాదాత్మ్యంతో ముద్దుపెట్టుకున్న వర్ధని పరుపు మీద వెల్లకిలా పడుకుని ఒక కాలు సగం పైకి లేపి గుండెల మీద ఉత్తరాన్ని ఉంచుకుని దానిపై పమిట కప్పింది. అటుపై కవరు పరిశీలించింది.

కవరు లోపల అతుక్కున్నట్టుగా ఉన్న డీడీని బయటకు లాగింది.

దానిపై వర్ధని పేరు రాసి మూడు వేలు అని వేసి ఉంది.

అది పంపాల్సిన ఆవశ్యకతను జ్ఞప్తికి తెచ్చుకుంటూ గతంలోకి వెళ్లింది వర్ధని.

★ ★ ★

వర్ధనమ్మగారి ఒక్కగానొక్క కొడుకు త్రినాథరావు ఏకైక కుమార్తె వర్ధనికి, ఒక్కగానొక్క కూతురు కళ్యాణి ఏకైక కుమారుడు చంద్రానికి పదిహేనురోజుల క్రితం వివాహం జరిగింది.

## కత్రినా బిజీ

మోడల్‌గా విజృంభిస్తున్న కత్రినా నెలలో చాలాకాలం హైదరాబాద్‌లోనే ఉంటోంది. 'మల్లీశ్వరి'లో అవకాశం వచ్చినట్టుగా వచ్చి చేజారిపోయినా ప్రముఖ కంపెనీల ఫంక్షన్లు, బ్రాంచీల ప్రారంభోత్సవాలలో విరివిగా పాల్గొంటూ చాలా బిజీగా ఉంటోంది. ఎలాగైనా తెలుగు సినిమాల్లో ఛాన్స్‌లు కొట్టేయడం కోసం ఆమె తెలుగు నిర్మాత, దర్శకుల్ని ఆకట్టుకునేందుకు తెగ ప్రయత్నాలు చేస్తోంది. మంచి శరీర సౌష్టవం, కట్టిపడేసే అందం ఉన్న కత్రినా మంచి నటిగా గుర్తింపు పొందాలనుకుంటోంది. హైదరాబాద్‌తో తనకి అనుబంధం బాగా పెరిగిపోతోందంటోంది కత్రినా.



చిన్నప్పుడు ఒకరినొకరు ఎంతగా ద్వేషించుకునే అవకాశం ఉందో అంతగా ద్వేషించుకున్న చంద్రం, వర్ధనిలు యవ్వనరేకలు విరిసిన తర్వాత ఒకరినొకరు చూసుకుని విస్తుపోయారు.

తమ మనసులు కలుపుకుని ఒక అంగీకారానికి వచ్చిన తర్వాత పెద్దలందరినీ సమావేశపరిచి తమ నిర్ణయాన్ని చెప్పడంతో ముందు ఆశ్చర్యపోయినా, తరువాత తాతగారు, బామ్మగారు, చంద్రం తల్లిదండ్రులు, వర్ధని తల్లిదండ్రులు మనస్ఫూర్తిగా సంతోషించారు. చంద్రం ఎయిర్‌ఫోర్స్‌లో రేడియో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు.

పెళ్లి పూర్తయ్యాక కూతురు, అల్లుడుతో కలిసి నారాయణమూర్తిగారు వారింటికి వెళ్ళారు. వర్ధనమ్మగారు పదహారు రోజుల పండుగకు మనవడిని, మనవరాలిని తీసుకుని కూతురు ఇంటికి వెళ్ళాల్సి ఉంది.

శోభనం ముహూర్తం పెళ్లయిన వెంటనే కుదరకపోవడంతో ఆ నాలుగు రోజులు మిగతా ముచ్చట్లతో కాలక్షేపం చేశారు అందరికందరూ బంధువులే కాబట్టి.

ఆ తరువాత రాత్రి శోభనం ముహూర్తం నిర్ణయించారు.

గది అంతా శోభాయమానంగా అలంకరించారు.

విశాలమైన గదిలో మధ్యగా పాతకాలపు పట్టెమంచం. దానిపై పెరట్లోని బూరుగుచెట్టునుంచి కాయలు కోయించి దూది ఏకించి, ఒత్తుగా, మెత్తగా అందంగా కుట్టించిన కొత్త పరుపు, దానిపై జరిగే కార్యానికి ప్రత్యక్ష సాక్షులు తామే అన్నట్టు విశాల చక్షువుల్లా ఉన్న దిండ్లు.

గది నాలుగు మూలలా స్టూల్స్ వేసి పువ్వులు ఎంబ్రాయిడరీ చేసిన క్లాత్ వేసి వాటిపై సువాసనలు వెదజల్లే బంతి పూల గుత్తులు, చామంతి గుత్తులు, హైబ్రీడ్ గులాబీ రకాల గుత్తులు, మరువం, దవనం కొమ్మల మధ్య అమర్చిన చిట్టి చామంతుల గుత్తులు మరీ మరీ ముచ్చటగొలిపే విధంగా ఉన్నాయి.

నాలుగైదు రకాల పళ్ళు, పదహారు రకాల స్వీట్లు వెండి పళ్ళాలలో యజ్ఞసామాగ్రిలా ఎదురుచూస్తున్నాయి.

యథావిధిగా పూజ జరిగి చంద్రం చిటికెన వేలు పట్టుకుని గదిలోకి అడుగుపెట్టబోతుంటే వర్ధనిని ఆపారు వర్ధనమ్మగారు.

''ఒసేవ్ అమ్మాయ్! ఆ పట్టె మంచం పాత కాలంది. ముట్టుకుంటే పుటుక్కున విరిగేలా ఉంది. దాన్ని తయారుచేసి వాడకం మొదలుపెట్టాక తరాలు గడిచిపోయాయిగాని దానిని బాగుచేయించడమే కుదర్లేదట. మా అత్తగారు చెప్పేది. ఎలా కుదురుతుంది? ఈ శుభకార్యం జరిగి పదహారు రోజుల పండుగ జరిగేవరకూ వాడేవారట. వాడాక తిరిగి అటకెక్కించేవారు. అసలే ఈ కాలం పిల్లలు పరమ ముదుర్లు. పిచ్చిపిచ్చి వేషాలేయక నెలరోజులు తిరక్కుండానే కడుపు పండాలి అనుకోండి. వాడెంత మనవడైనా ఈ విషయాలు వాడితో నేను చెప్పలేను కదా. ఇప్పుడే పిల్లలు వద్దు అనే పిచ్చి ఆలోచనలు వద్దు. ఒకర్ని ముందుకనేస్తే తర్వాత మీ ఇష్టం. అర్ధమైందా. మంచం మాత్రం జాగ్రత్త! ఏదో ఈ శుభకార్యం గడిచిపోతే తర్వాతనైనా బాగు చేయిస్తాను, అర్ధమైందా'' అందామె.

''పో బామ్మా! మరీ విచిత్రంగా మాట్లాడతావు. ఎక్కడైనా మంచాల మీద పడుకుంటేనే పిల్లలు పుడతారా ఏమిటి? దేశ జనాభా ఇంతలా పెరిగిపోతోందంటే అందరిళ్ళలోనూ ఈ పట్టె మంచాలే ఉంటాయా ఏమిటి? గుడిసెల్లో వాళ్ళు కాపురాలు చేసి పిల్లల్ని కనడంలేదూ'' నిర్లక్ష్యంగా నవ్వేస్తూ అంది వర్ధని.

''నోరు మూసుకుని బామ్మ చెప్పిందో చెయ్యి. అందరి సంగతి అనవసరం. మన వంశం అంతా ఈ పట్టెమంచం మీదే వృద్ధి అయింది. ఈ మూడు నిద్రలు జరిగేవరకూ మంచం జాగ్రత్త!'' తల్లి కసరడంతో, వర్ధని-

''అంటే మంచానికేం జరగకూడదు. మేము మాత్రం ఏమైనా ఫర్వాలేదు. అంతే కదా!'' అంది.

''నీ మొహం! మీరు బాగుండాలనే మా తాపత్రయం అంతా పిచ్చిదానా!'' చిరుకోపంగా ఉన్న వర్ధని బుగ్గ చిదిమి పాలగ్లాసు అందించారు వర్ధనమ్మగారు.

వర్ధని లోపలకు నడిచింది.

★ ★ ★


''అక్కడే నిలబడ్డావేం? ఇలా వచ్చి మంచం మీద కూర్చో'' అన్నాడు చంద్రం గుమ్మం దగ్గరే ఆగిపోయిన వర్ధనిని చూస్తూ.

''నువ్వు మంచం మీద పడుకో బావా! నేను నేలమీద పడుకుంటాను. మంచం బాగా ఊగిసలాడుతోందట. దానిమీదే వంశం వృద్ధి అవ్వాలిట. జాగ్రత్త బావా!'' వచ్చే నవ్వును ఆపుకుంటూ గోముగా అంది వర్ధని అతని దగ్గరగా వచ్చి పాలగ్లాసు అందించి.

కోపంగా గ్లాసులో పాలన్నీ త్రాగేసి,

## నాకది ఇష్టం ఉండదు

ఈరోజుల్లో ఎక్స్‌పోజింగ్‌లు లేకుండా సినిమాలు రావడం లేదు. ఎంత నిబద్ధత ఉన్న హీరోయిన్ అయినా ఏదో ఒక సందర్భంలో దర్శకుల ఒత్తిడి మేరకు సెక్సీగా కన్పించక తప్పడం లేదు. 'తనకు సినిమాలు అవకాశాలు తగ్గిపోయినా సెక్సప్పీల్ ఉన్న డ్రెస్సులు ధరించను' అని ఖచ్చితంగా చెబుతోంది అమృతా రావు. ఇష్క్ విష్క్ సినిమా సక్సెస్‌తో ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకున్న అమృతా స్క్రిప్ట్ ప్రకారం డిమాండ్ చేసినా తన అభిమతానికి వ్యతిరేకంగా ఏమీ చెయ్యనంటోంది. 'ప్రతి నటీ తన మనస్సాక్షికి అనుగుణంగా నడుచుకోవాలి. ఎవరో డిమాండ్ చేశారని కాకుండా తమ కెరీర్‌ని దృష్టిలో ఉంచుకుని విలువలతో కూడిన జీవితాన్ని సాగించాలి' అంటూ లెక్చర్ ఇస్తోందీ భామ.



గ్లాసు పక్కనపెట్టి ఒక్క ఉదుటున మంచం దిగి ఆమెను అమాంతంగా వాటేసుకున్నాడు చంద్రం.

''వదులు బావా!'' అనే అవకాశం ఆమెకు ఇవ్వలేదతను అయిదు నిముషాలపాటు.

తొలిసారిగా అధరామృతాన్ని అంతసేపు చవి చూసిన ఆమె పూర్తిగా వివశురాలై టేకు వృక్షం లాంటి అతన్ని దొండ తీగలా అల్లుకుపోయింది.

## థ్రిల్లింగ్‌గా ఉంది


**వెండితెరమీద అందాలారబోసే తారల జీవితాల వెనుక ఎన్నో కథలుంటాయి. అందాలపోటీలనించి సినిమాల్లోకి వచ్చేసిన సెలీనా జైట్లీకి చిన్నప్పటినించీ డైరీలు రాయడం బాగా అలవాటు. '17 ఏళ్ళ ప్రాయంలో ఒరిస్సాలో డెంటిస్ట్రీ చదువుకునేటప్పుడు ఈ అలవాటు బాగా పెరిగింది. కాలేజీలో ఏం జరిగిందో ఇంటికొచ్చాక దాన్ని అక్షరీకరించేదాన్ని. అప్పుడు రాసిన వాటిని ఇప్పుడు చదువుతుంటే భలే థ్రిల్లింగ్‌గా ఉంది. ఇప్పుడు సినిమాల్లోకి వచ్చాక కొంచెం బిజీగా మారిపోయాను. డైరీ రాయడం మాత్రం ఆగలేదు. డైరీ మనలో వచ్చిన మార్పుల ప్రతిబింబం. తన మనసులోని భావాలను డైరీలో రాస్తూ ఎంతో ఆనందం పొందుతుంటాను' అని చెబుతోంది ఈ బెంగాలీభామ.**

అతనిలో ఆమెకు నచ్చిన అద్భుతమైన అంశం ఏమిటంటే ఎక్కడా మొరటుదనం ప్రదర్శించకపోవడం.

ఏ భాగాన్ని అతడు స్పృశించినా అపురూపమైన వస్తువుని ముఖమల్ గుడ్డతో అద్దుతూ ఒత్తుతూ తుడుస్తున్నట్టుగా ఆ ప్రాంతం అంతా పారవశ్యంతో మమేకం అయిపోతుంటే ఆమె తనూపుష్పం తనలోని రేకుల్ని ఒక్కొక్కటినీ విచ్చుకోసాగింది.

పక్క ఏమాత్రం నలగకుండా అతను తన మనోగ్రహప్రవేశం చేసి అణువణువూ తిరుగాడుతుంటే అతని చాకచక్యానికి ఆశ్చర్యపోయిన ఆమె అతనితోపాటూ తనూ సంచరించసాగింది.

తమ వంశాభివృద్ధికి సహకరించిన తన్మయత్వంతో కాబోలు- తనపై వివశులై అలసిసొలసిన ఆ జంటతో తపస్సమాధిలో ఉన్న యోగసిద్ధుడిలా ప్రశాంతంగా ఉంది పందిరిమంచం ఇప్పుడు.



★★★

మూడో రోజు సాయంత్రం వేళ అర్జంట్‌గా మరో రెండు రోజులలో డ్యూటీకి హాజరుకమ్మని టెలిగ్రాం వచ్చింది చంద్రానికి.

మరునాటి ఉదయం ట్రైన్ ఉంది. దానికి బయల్దేరడానికి నిశ్చయించుకున్నాడతను.

గత రెండు రోజులుగా మంచం క్షేమంగా ఉండడంతో అటు 'ఏమీ' జరగలేదేమో అనే అనుమానం ఒకప్రక్క ముల్లులా గుచ్చుతుంటే ప్రతీ క్షణం రోమాంచకమైన తన్మయత్వంతో ఏదో లోకాలలో తేలిపోతున్న మనవరాలి కళ్ళలోని సిగ్గు దొంతరలు అన్నీ సవ్యంగా జరుగుతున్నాయన్న ఆనందాన్ని, సంతృప్తినీ మిగిల్చాయి వర్ధనమ్మగారికి.

కానీ మూడో రాత్రి వెళ్ళిపోతానన్న విరహవేదన భరించలేకో, దూరమై తిరిగి దగ్గరయ్యే క్షణం కోసం నిరీక్షించే ఓపిక లేకో చంద్రంతోపాటు సమానంగా రెచ్చిపోవడంతో పట్టెమంచం అందరూ గాఢనిద్రలో ఉండగా పుటుక్కున విరిగిపోయింది. ఆ గది మండువా లోగిలికి దూరంగా చివర్న ఉండడంతో ఎవరికీ నిద్రాభంగం కలగలేదు.

విరిగిన పట్టెలు చెరొకవైపు పడగా తల దిక్కువైపు, కాళ్ళదిక్కువైపు భాగాలు అంతక్రితం వాడిన పరుపు, దిళ్ళు చెరొకవైపు నేలమీద ఉంచడంతో వాటిమీద పడ్డాయి.

మధ్యలోని నవ్వారు పట్టె మాత్రం చిన్నగా శబ్దం చేసినా ఒత్తైన పరుపు ఆ శబ్దాన్ని బయటకు పోనివ్వకుండా కాపుకాసింది.

నేలమీద పూర్తి స్వేచ్ఛాపరిధి లభించడంతో చంద్రం ఆకాశంలోని చంద్రుని వేగంతో సమానంగా ప్రయాణించి ప్రయాణించి ఉదయం అమ్మమ్మ నిద్రలేవకుండానే, తప్పక వదలలేక తనను వదిలి డ్యూటీకి వెళ్ళిపోయాడు.

ఆ తరువాత బామ్మ చదివిన దండకానికి తాను చెవిటిదైపోయిందిగానీ అతనే ఉండి ఉంటే తెలిసేది తనెంత తలపట్టుకుని కూర్చున్నదీ.

ఏది ఏమైనా చంద్రుడు చంద్రుడే. బామ్మకు ముఖం చూపించలేక మబ్బున దాగిన చంద్రుడు.

ఈ మబ్బు తాత్కాలికం. బావకు సెలవు దొరికాక, ఈలోపు పట్టెమంచం తను పంపిన డబ్బుతో మళ్ళీ సింగారిస్తే ఆనాటి నుంచి ప్రతీ రేయి తమకు కార్తీకపౌర్ణమే.

బావ తాలూకు పరిమళాలతోపాటు, అనుభూతుల చందనాలు ఆస్వాదిస్తూ అలా ఎంతసేపు ఉండిపోయిందో వర్ధనికే గుర్తులేదు.

''ఏమే అమ్మాయ్! ప్రొద్దుటనగా గదిలో దూరావు. ఆ ఉత్తరం నమిలి నెమరేసుకుంటే సరిపోతుందా! ఆకలి వేయడం లేదా?'' అడిగింది వర్ధనమ్మగారు లోపలికి వచ్చి మనవరాలి పొట్టమీద చేయి వేస్తూ.

వర్ధని లేచి బామ్మగారి బుగ్గమీద గట్టిగా ముద్దు పెట్టుకుని చేతిలో డీడీ ఉంచింది.

''ఏమిటే ఇది?'' అన్నారావిడ.

''నీ మనవడు మంచం బాగుచేతకు మూడు వేలు పంపాడు బామ్మా! ఎప్పుడొస్తాడో తెలీదు హఠాత్తుగా ఊడిపడతాడట'' అంది బామ్మ భుజం చుట్టూ చేయి వేస్తూ.

''రానీ భడవని! చెయ్యాల్సిందంతా చేసి ముఖం చాటేస్తే ఊరుకుంటాననుకున్నాడేమో! సరేగానీ అన్నానికి పద!''

''ఇంతకీ మంచం ఎప్పుడు బాగుచేయిస్తావు?'' గారం గునుస్తూ అడిగింది వర్ధని.

ఆమె మాట పూర్తయ్యేలోగా వర్ధని తల్లి లోపలికి వస్తూ అంది-

''అత్తయ్యా! వడ్రంగిని రమ్మన్నారట కదా. వచ్చాడు. కూర్చోబెట్టాను. అన్నాలు తిని పని పురమాయిద్దురుగానీ! రండి వడ్డించాను'' అంటూ బయటకు దారితీసింది.

అందరూ బయటకు వెళ్ళిపోయిన ఆ గదిలో పట్టెమంచం భాగాలు తామెపుడు కలిసి, వారినెపుడు కలుపుతామా అన్నట్టు జాలిగా చూస్తున్నాయి.

☆